
మేడిపల్లి: దమ్మన్నపేటలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ , నేతలు


కోనరావుపేట: వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు

# సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

- వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- చల్మెడ లక్ష్మీనరంసహారావుకు మద్దతుగా నాయకుల ప్రచారం


కథలాపూర్: భూషణరావుపేటలో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న జడ్పీ చైర్‌పర్సన్ వసంత, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి


చందుర్తి: చల్మెడకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు


వేములవాడ రూరల్, నూకలమర్రిలో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

మేడిపల్లి, నవంబర్ 28 : కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి జరుగుతున్నదని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంతోపాటు వల్లంపల్లి, కల్వకోట, దమ్మన్నపేట, భీమారం మండలం మన్నెగూడెం గ్రామాల్లోని బీఆర్ఎస్ కార్యకర్తలను మంగళవారం జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంతతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల సరళిని అడిగి తెలుసుకొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు తెలంగాణ ఏ విధంగా ఉందో, తెలంగాణ వచ్చినంక ఏ విధంగా అభివృద్ధి చెందిందో ప్రజలకు వివరించాలని తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలన్నారు. చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, సర్పంచులు కాచర్ల సురేశ్, వెల్మ సమత, నవీన్ రెడ్డి, ఆదె హన్మక్క, లక్ష్మీరాజం, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్ రావు, ఎంపీటీసీ అంకం వినోద, విజయసాగర్, మకిలి దాస్, నాయిని మమత, రవిగౌడ్, ఆదె రాజన్న, మాజీ సర్పంచ్ గౌరి భూమయ్య, డైరెక్టర్ కొండ కిషన్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వెంకటేశ్ పాల్గొన్నారు.

### మేడిపల్లి, భీమారంలో ప్రచారం

మేడిపల్లి, భీమారం మండలాల్లో వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును గెలిపించాలని ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దోనకంటి ఉమాదేవి, రాజరత్నాకర్‌రావు, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు మిట్టపెల్లి భూమారెడ్డి, నాయకులు దోనకంటి వంశీరావు, తోకల రవీందర్, ఎండీ అజీమొద్దీన్ పాల్గొన్నారు.

### కారు గుర్తుకు ఓటు వేయాలి

కథలాపూర్, నవంబర్ 28: ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి కోరారు. మంగళవారం భూషణరావుపేట, ఊట్‌పల్లి, కథలాపూర్ గ్రామాల్లో ఇంటింటా ప్రచారంలో భాగంగా వారు పాల్గొని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్‌ను మూడో సారి సీఎం చేయాలంటే అందరూ కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొండ ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు వర్ధినేని నాగేశ్వర్‌రావు, కల్లెడ శంకర్, మామిడిపెల్లి రవి, సబ్బని గంగు, గజ్జెల స్వామి, ఏజీబీ మహేందర్, కొత్తపెల్లి శ్రీనివాస్, బొప్పరతి రామకృష్ణ, గడ్డం దేవారెడ్డి, పూంద్ర జనార్దన్‌రెడ్డి, ప్రవీన్, ముస్కు శ్రీనివాస్, సంతోష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బద్దం మహేందర్ రెడ్డి, తీట్ల శంకర్, లోక విజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

### ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చూడాలి

ఓటర్లందరూ ఓటు వేసేలా బీఆర్ఎస్ కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ సూచించారు. బొమ్మెన గ్రామంలో మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమతో కలిసి కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లోని ప్రతి ఓటరుకు అవగాహన కల్పించి అందరూ ఓటు హక్కును వినియోగించుకునేలా బీఆర్ఎస్ కార్యకర్తలు పని చేయాలని, దివ్యాంగులు, వృద్ధుల కోసం వాహనాలు ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కారు గుర్తుకు ఓటేసి వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీ వైస్‌చైర్మన్ వొద్దినేని హరిచరణ్‌రావు, సర్పంచ్ పిడుగు లావణ్య, తిరుపతిరెడ్డి, నాయకులు మహిపాల్‌రెడ్డి, అక్కెల మారుతి, రొక్కం హరీశ్‌రెడ్డి, గట్ల గంగాధర్, నాగరాజు ఉన్నారు.

### చల్మెడ మద్దతుగా ప్రచారం

కోనరావుపేట, నవంబర్ 28: వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా మరిమడ్లలో మాజీ మావోయిస్టు, బీఆర్ఎస్ నాయకురాలు నేరెళ్ల జ్యోతి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సీఎం కేసీఆరే మళ్లీ సీఎం కావాలన్నారు. కారు గుర్తుకు ఓటేసి చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే శివంగాళపల్లి, మామిడిపల్లిలో స్థానిక నేతలు ఇంటింటా ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు.


వేములవాడ: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు

### చల్మెడకే మా తొలి ఓటు

రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌కే తమ సంపూర్ణ మద్దతు అని యువకులు ప్రకటించారు. వెంకట్రావుపేటలో నూతనంగా ఓటు హక్కు పొందిన 50 మంది యువకులు చల్మెడ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారు మాట్లాడుతూ తమ తొలి ఓటు చల్మెడకే అంటూ స్పష్టం చేశారు. ఇక్కడ సర్పంచ్ మంతెన సంతోష్, నేత రవీందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

### వేములవాడలో ప్రచారం

వేములవాడ, నవంబర్ 28 వేములవాడ పట్టణంలో మంగళవారం వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా నాయకులు ప్రచారం నిర్వహించారు. పలు వార్డులలో ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని యజమానులను కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి చల్మెడ లక్ష్మీ నరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

### అభివృద్ధిని చూసి ఓటేయాలి

చందుర్తి, నవంబర్ 28: సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని సర్పంచ్ ఏనుగుల జమున కోరారు. మంగళవారం కట్ట లింగంపేటలో బీఆర్ఎస్ శ్రేణుల లతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇక్కడ సర్పంచ్ ఏనుగుల జమున, వార్డు సభ్యులు దువ్వ నాగవ్వ, ఏనుగుల వనిత, గ్రామాధ్యక్షుడు మోతుకుపల్లి జలంధర్, మాజీ సర్పంచ్ గంధ్ర లక్ష్మణ్ రావు, బోడపట్ల కుంటయ్య, దువ్వ లక్ష్మీరాజం, మొగులోజు తిరుపతి ఉన్నారు.

### చల్మెడను గెలిపించాలి

వేములవాడ రూరల్, నవంబర్ 28 : వేములవాడ, వేములవాడ రూరల్ మండలంలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు మద్దతుగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నూకలమర్రి, చెక్కపల్లి, నాగయ్యపల్లి, అనుపురం, రుద్రవరం, మారుపాక, చంద్రగిరి, శాత్రాజుపల్లి, నాంపెల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పిట్టల వెంకటేశ్, సోమినేని బాలు, నరేశ్, పరశురాములు, చంద్రయ్య పాల్గొన్నారు.


వేములవాడ: పట్టణంలోని 21వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ నరాల శేఖర్



కోనరావుపేట: మరిమడ్లలో ఓటును అభ్యర్థిస్తున్న నేరెళ్ల జ్యోతి, నేతలు కోనరావుపేట: శివంగాళ పల్లిలో ఈవీఎం ప్యాడ్‌లో కారు గుర్తును చూపుతూ ఓటును అభ్యర్థిస్తున్న నేతలు